జూబ్లీహిల్స్ డివిజన్ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్

ఉదయ్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి

మాయమాటలు నమ్మి ఆగం కావద్దు

- పేదలందరికీ గృహలక్ష్మి కల్పిస్తాం
- కార్నర్ సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్

గురుబ్రహ్మనగర్ బస్తీలో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్

బంజారాహిల్స్, నవంబర్ 23 : జూబ్లీహిల్స్ డివిజన్‌లోని గురుబ్రహ్మనగర్, దుర్గాభవాని నగర్ బస్తీల్లో నివాసం ఉంటున్న పేదలందరికీ ఇండ్ల నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకంలో రూ.3లక్షల ఆర్థిక సాయం అందించే బాధ్యత తనదేనని ఖైరతాబాద్ నియోజకవర్గ అభ్యర్థి దానం నాగేందర్ హామీ ఇచ్చారు. గురువారం సాయంత్రం గురుబ్రహ్మనగర్‌లో బస్తీ అధ్యక్షుడు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో దానం నాగేందర్ మాట్లాడుతూ పేదలు నివాసం ఉంటున్న బస్తీలను కాపాడింది తానేనని, అతి త్వరలో గురుబ్రహ్మనగర్ బస్తీలోని ప్రతి గుడిసె స్థానంలో పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత కూడా తనదేనన్నారు. గతంలో ప్రజల కోసం ఏనాడు మంచి పనులు చేయని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు వచ్చి కొంత మంది మనస్సులను చెడగొడుతున్నారని, అలాంటి వారిని నమ్మి ఓటు వేస్తే నష్టపోయేది పేదలేనన్నారు. జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు మామిడి నర్సింగ రావు, బస్తీ బీఆర్ఎస్ నేతలు రాంచందర్, మాణిక్యం, ఈశ్వరయ్య, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

- ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపుకోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు ఆయన సతీమణి ప్రచారంలో పాల్గొంటున్నారు. బంజారాహిల్స్‌లో మహిళా నేతల సమావేశంలో దానం నాగేందర్‌తో పాటు ఆయన సతీమణి అనిత పాల్గొని బీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరారు.
- బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలన్నీ కళ్లముందే కనిపిస్తున్నా ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాయమాటలను నమ్మి ఆగం కావద్దని బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ మహిళలను కోరారు.

హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డు సాధిస్తారు..

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించడంతో పాటు దక్షిణాదిలో మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ సరికొత్త రికార్డును సాధించడం ఖాయమని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, ఖైరతాబాద్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి కోలేటి దామోదర్ గుప్తా అన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్ గౌడ్

దత్తానగర్‌లో ప్రచారం చేస్తున్న హిమాయత్‌నగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు శ్రీనాథ్

దానం నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

సోమాజిగూడలోని బీఎస్‌మక్తాలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే అహ్మద్, నాయకులు సల్లావుద్దీన్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలంటూ, అభివృద్ధిని కొనసాగించుకునేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.దానం నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి.–ఖైరతాబాద్, నవంబర్ 23

ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఖైరతాబాద్, నవంబర్ 23 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం సెంట్రల్ జోన్ అడిషనల్ డీసీపీ ఆనంద్, సైఫాబాద్ ఏసీపీ సంజయ్ కుమార్ నేతృత్వంలో ఖైరతాబాద్, సైఫాబాద్, నాంపల్లి పోలీస్ స్టేషన్లకు చెందిన అధికారులు, సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లోనుకావద్దని, శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు.

తొలగించిన 26 కులాలను తిరిగి కలపాల్సిందే

ఖైరతాబాద్, నవంబర్ 23 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం తొలగించిన 26 కులాలను తిరిగి కలుపాలని పలు పార్టీలు కోరుతున్నాయని, వెంటనే ఆ నిర్ణయాన్ని విరమించుకోవాలని తెలంగాణ బీసీ (ఏ) కులాల హక్కుల పరిరక్షణ సమితి కోరింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ భాగయ్య, ఎంఎస్ నరహరిలు మాట్లాడుతూ ఏపీకి చెందిన 26 కులాలను తొలగించడం వల్ల ఇక్కడి వారికి అనేక అవకాశాలు వచ్చాయన్నారు.

ప్రైవేట్ టీచర్లను ఆదుకోవాలి

ఖైరతాబాద్, నవంబర్ 23 : రాష్ట్రంలోని చాలీ చాలనీ వేతనాలను పనిచేసుకున్న ప్రైవేట్ టీచర్లను ఆదుకోవాలని తెలంగాణ ప్రైవేట్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కార్తీకర్ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 11 వేల ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న 32 లక్షల మంది విద్యార్థులకు సుమారు 5లక్షల మంది ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారన్నారు.

పేద పిల్లలకు విద్యనందిస్తే నిజమైన సంతృప్తి

ఖైరతాబాద్: పేద పిల్లలకు విద్యనందిస్తే జీవితానికి నిజమైన సంతృప్తి లభిస్తుందని బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు షేక్ చాంద్ పాషా అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ మధ్యలో మానివేసిన వారితో పాటు పేద, అనాథ పిల్లలకు విద్యనందించడం కోసం 2002 సంవత్సరంలో నల్గొండ జిల్లా నాగార్జునసాగర్, నాటి ఉమ్మడి రాష్ట్రంలోని విజయపురి సౌత్‌లో ఈ సంస్థను స్థాపించామన్నారు.

బీఆర్ఎస్‌లో కాంగ్రెస్, బీజేపీ నాయకుల చేరికలు

బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్

బంజారాహిల్స్, నవంబర్ 23 : జూబ్లీహిల్స్ డివిజన్‌కు చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ సమక్షంలో పార్టీ సీనియర్ నేతలు పోతుల మల్లేశ్, చక్రవర్తితో పాటు సుమారు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరితో పాటు బీజేపీ నేత శ్రీను తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయ్యిందని, బీసీల పట్ల ఆ పార్టీ నేతల వైఖరితో పలువురు బీసీ నాయకులు పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఒక బీసీ అభ్యర్థిగా తనకు ముఖ్యమంత్రి కేసీఆర్ మరో సారి ఖైరతాబాద్‌లో అవకాశం కల్పించారని, బీసీ, ఎస్సీలు, మైనార్టీలతో సహా అన్ని వర్గాల మద్దతుతో మరో సారి విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్, మాజీ కార్పొరేటర్ ఖాజా సూర్యనారాయణ, బీఆర్ఎస్ నేతలు నర్సింగ రావు, మాణిక్ చౌదరి, రవి నాయక్, నాగేశ్‌తో పాటు పార్టీలో చేరిన అనిల్, సురేశ్, నాగన్న, చిన్నా ఉన్నారు.